క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున ఆదివారం నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఇస్లాంపుర, పాట్టుగడ్డ, సిమెంట్ రోడ్డు, లైన్‌వాడ, అక్కచెల్మ ప్రాంతాల్లో ఉదయం 5.30 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

దివ్యాంగురాలిని ఆదుకోవాలి

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు నీలం లక్ష్మీదేవిని ఆదుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. లక్ష్మీదేవి తన ఇంటి పక్కనున్న వారికి నెలకొన్న వివాదం నేపథ్యంలో అధికార పార్టీ నాయకులు ఆమెకున్న రేషన్‌కార్డును రద్దు చేశారని, ఇంటికి మిషన్ భగీరథ నీరు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మైల నర్సింహ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడిగె లక్ష్మయ్య, చేపూరి రాజు, ఆదిమల్ల దేవేందర్, ముంత మల్లేష్, గరిషె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ పీజీటీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూప రాణి శనివారం తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్ పీజీ టీతోపాటు బీఈడీ అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హతతోపాటు అనుభవం ఉన్నవారికి ఎంపికలో ప్రాధాన్యత ఇస్తామన్నారు.

జీపీ భవనం పనులు ప్రారంభం

కనగల్ : మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం పనులను వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ శ్రీనివాస్, సర్పంచ్ ఆదిమల్ల లింగయ్య, రామచంద్రు, శివ, పరమేష్, గణేశ్, నర్సింహారావు, సతీష్‌రావు, పిల్లి జానార్దన్ ఉన్నారు.

హిందీ భాషా దినోత్సవం

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీడీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఓం నిధిశర్మ పాల్గొని హిందీ భాషా ప్రాధాన్యత, ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జి.ఎస్.జగన్, కలీముద్దీన్, డాక్టర్ సీతారామ్ రాథోడ్, కృష్ణ కౌండిన్య, వి.వి.సుబ్బారావు, ఎస్.దీపిక, వెల్దండ శ్రీధర్, లవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనం ఇవ్వాలి

కనగల్ : మాజీ ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనం అందించాలని మాజీ ప్రజాప్రతినిధుల సంఘం నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్ సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరాడు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ప్రజాప్రతినిధులకు పింఛన్లు, హెల్త్‌కార్డులు, ఉచిత బస్‌పాస్, డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఖాళీ స్థలం ఉన్న వారికి రూ.3 లక్షల స్కీం వర్తింపజేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద దీక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

స్వామినాథన్‌కు నివాళి

చిట్యాల : వ్యవసాయ రంగానికి నిరంతరం కృషి చేసిన హరిత విప్లవ పితామహుడు ఎం ఎస్.స్వామినాథన్ సేవలు మరువలేనివని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాలలో శనివారం రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో ఎంఎస్.స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ నివేదిక ఆధారంగా దేశంలలో వ్యవసాయ, రైతు సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు లభించాయన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీను, నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, లడే రాములు పాల్గొన్నారు.

4న ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపిక

నల్లగొండ రూరల్ : వెస్ట్‌జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్‌కు మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అక్టోబర్ 4న ఎంపిక చేయనున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వలంటీర్లలో నైపుణ్యాలను పెంచేందుకు కేంద్ర క్రీడలు,యువజన సర్వీస్‌ల శాఖ ఆధ్వర్యంలో వలంటీర్లను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని వలంటీర్లు హాజరు కావాలని, ప్రతిభ ఆధారంగా ఎంపిక ఉంటుందని తెలిపారు.

పరీక్షల కోఆర్డినేటర్‌గా భిక్షమయ్య

మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరీక్షల కోఆర్డినేటర్‌గా భిక్షమయ్యను నియమిస్తూ శనివారం రిజిస్ట్రార్ కృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. భిక్షమయ్య ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని పేర్కొన్నారు.

వృత్తిదారులకు సంక్షేమ భవనాలు

- పలు చోట్ల శంకుస్థాపనలు
- సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న కుల వృత్తిదారులు


చిట్యాలలో యాదవ సంక్షేమ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి (ఫైల్)

చిట్యాల : నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల, నార్కట్‌పల్లి, రామన్నపేట మండలాల్లో పలు కుల వృత్తిదారుల సంక్షేమ భవనాలకు నిధులు మంజూరయ్యాయి. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక చొరవతో ఎస్‌డీఎఫ్ ద్వారా మంజూరైన నిధులతో మండల కేంద్రాల్లో ఈ భవనాలను నిర్మించనున్నారు. ఇప్పటికే పలు సంక్షేమ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సంక్షేమ భవనాల్లో వృత్తిదారుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు సమావేశాలను నిర్వహించుకునేలా అన్ని వసతులతో నిర్మించనున్నారు.

పలు భవనాలకు శంకుస్థాపనలు..

నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల, నార్కట్‌పల్లి, రామన్నపేట మండల కేంద్రాల్లో ఎస్‌డీఎఫ్ ద్వారా మంజూరైన నిధులతో కుల వృత్తిదారుల సంక్షేమ భవనాలు నిర్మించనున్నారు. చిట్యాలలో శాలివాహన, మత్స్యకారుల భవనాలకు రూ.10 లక్షల చొప్పున, యాదవ, గౌడ కుల సంక్షేమ భవనాలకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఆర్ఎంపీ వైద్యుల సంక్షేమ భవనానికి స్థలంతో పాటు రూ.10 లక్షలు మంజూరయ్యాయి. ఎస్టీ సంక్షేమ భవనానికి రూ.10 లక్షలు, మండల యాదవ సంక్షేమ సంఘం భవనానికి రూ.20 లక్షలు, సంజీవయ్య నగర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు కాగా ఇటీవల నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. మండలంలోని వనిపాకల గ్రామంలో గౌడ సంక్షేమ భవనానికి, ఉరుమడ్లలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఆ భవనాలకు సంబంధించి కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్ పత్రాలను ఆయా సంఘాల ప్రతినిధులకు ఇటీవల అందజేశారు. మండలంలోని వెలిమినేడులో సైతం యాదవ, ముదిరాజ్, గౌడ సంక్షేమ భవనాల నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ భవనానికి, రజక వృత్తిదారుల సంక్షేమ భవనానికి, గౌడ వృత్తిదారుల సంక్షేమ భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. కాగా శాలివాహన, యాదవ కుల వృత్తిదారుల సంక్షేమ భవనాలకు రూ.20 లక్షల చొప్పున, ఆర్ఎంపీ వైద్యుల సంక్షేమ సంఘం భవనానికి రూ.10 లక్షలు, పద్మశాలి సంక్షేమ సంఘం భవనానికి రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే ఇటీవల శంకుస్థాపన చేశారు.

రామన్నపేటలో..

రామన్నపేట మండల కేంద్రంలో వడ్డెర కులస్తుల సంక్షేమ భవనానికి, పద్మశాలి సంక్షేమ భవనానికి, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు, మండల ఆర్ఎంపీ వైద్యుల సంక్షేమ భవనాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఈ భవనాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్షేమ భవనా నిధులు మంజూరు కావడంతో ఆయా మండలాల్లోని కుల వృత్తిదారులు, ఆర్ఎంపీ వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమ భవనాల నిర్మాణం హర్షణీయం



చిట్యాల మండల కేంద్రంలో అన్ని కుల వృత్తిదారుల సంక్షేమ భవనాల నిర్మాణానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిధులను కేటాయించడం హర్షణీయం. కుల వృత్తిదారులు వివిధ పనుల కోసం మండల కేంద్రాలకు వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఉపయోగపడడంతో పాటు సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ సంక్షేమ భవనాలు ఉపయోగకరంగా ఉంటాయి.

– జడల ఆదిమల్లయ్య యాదవ్, ఏఎంసీ చైర్మన్, చిట్యాల

అభివృద్ధిలో ఆదర్శంగా నీలగిరి పట్టణం

- రూ. 1200 కోట్ల నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధి
- పాలకవర్గ సమావేశంలో చైర్మన్ మందడి సైదిరెడ్డి


మాట్లాడుతున్న మందడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలోనే నీలగిరి పట్టణం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శనివారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పాలకవర్గ సమావేశం చైర్మన్ సైదిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో నీలగిరి పట్టణం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలను తలపిస్తోందని అన్నారు. పట్టణంలోని 48 వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం వార్డుకు ఒక కోటి రూపాయలు, విలీన గ్రామాలకు అదనంగా కోటి రూపాయల చొప్పున రూ. 55 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. పట్టణంలో ప్రధాన రహదారుల పనుల కోసం మరో రూ.32 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. అక్టోబర్ 2న మంత్రి కేటీఆర్ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఐటీ హబ్, రూ. 146 కోట్లతో చేపట్టిన పట్టణ సుందరీకణ, రోడ్లు, జంక్షన్ ప్రారంభిస్తారన్నారు. రూ. 90 కోట్లతో నిర్మించనున్న కళాభారతి, రూ. 139 కోట్లతో ఉదయ సముద్రం బండ్, రూ. 55 కోట్ల వార్డుల్లో అభివృద్ధి పనులు, రూ. 216 కోట్ల అమృత్ 2.0 పథకానికి, రూ.12 కోట్లతో నిర్మించనున్న కమర్షియల్ కాంప్లెక్స్, రూ.45 కోట్లతో నిర్మించనున్న మర్రిగూడ బైపాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనకు పార్టీలకతీతంగా హాజరు కావాలని కోరారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి పాలకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

తాగు నీటి సరఫరాలో జరుగుతున్న లోపాలను అరికట్టడంలో మున్సిపల్ ఈఈ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని కౌన్సిలర్ ఖయ్యుంబేగ్ ఆరోపించారు. దాంతో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ అభ్యంతరం తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో ఫిట్టర్, ఏఈ, డీఈలు, ఈఈ ఉంటారని, ఒక్క ఈఈని టార్గెట్ చేసి మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ కౌన్సిలర్లు అంటే గౌరవం లేదని, ప్రతి పని ఎమ్మెల్యే చేస్తానంటున్నాడని అనడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కాసేపటికి సమావేశం బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి బయటికి వెళ్లిపోయారు. అనంతరం ఎజెండా ఆమోదిస్తున్నట్లు చైర్మన్ సైదిరెడ్డి ప్రకటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణాచారి, అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, ఇతర అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి


మునుగోడు : ఊకొండి-తాళ్లవెల్లెంల బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు : బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుండ్లోరిగూడెం, బీరేల్లిగూడెం, రత్తిపల్లి, ఊకొండి, సింగారం గ్రామాల్లో బీటీ రోడ్ల ప్రారంభోత్సం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆవాస గ్రామానికి బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నియోజకవర్గవ్యాప్తంగా రూ. 400 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాల్లోని అర్హులైన వారికి కల్యాణలక్ష్మి, జీఓ 58 ఇంటి స్థలాల పట్టాలను మునుగోడులోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కర్నాటి స్వామి, చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి, తహసీల్దార్ ఎం.నరేందర్, వెంకట్‌రెడ్డి, లావణ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పందుల మారయ్య, పల్లెబోయిన యాదయ్య, పానుగంటి పారిజాత, నడిపల్లి యాదయ్య, గుర్రాల పరమేష, ఎంపీటీసీలు ఈద నిర్మలశరత్‌బాబు, పోలగోని విజయలక్ష్మిసైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా బీఆర్ఎస్

చండూరు : చేనేత కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరులో శనివారం నిర్వహించిన చేనేత మహాసభలో ఆయన మాట్లాడారు. జియో టాగ్ ఉన్న ప్రతి కార్మికుడికి ప్రతినెలా రూ.3000 ఇస్తున్నామన్నారు. జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కోడి వెంకన్న, రాధిక శ్రీనివాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జూలూరు శ్రీనివాసులు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపోలు నారాయణ, గంజి యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మర్రిగూడ : మండలంలోని అజ్జలాపురం–నర్సింహాపురం గ్రామాల మధ్య ఉన్న లింక్‌రోడ్డును బీటీగా మార్చాలని కోరుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి సేవా సమాజ్ నిర్మాణ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అజ్జలా పురం, నర్సింహాపురం గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా కంకర తేలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

నార్కట్‌పల్లిని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తా


నార్కట్‌పల్లి : ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి నార్కట్‌పల్లిని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో రూ.30 లక్షల నిధులతో పద్మశాలి భవనం, రూ.25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.15 లక్షలతో ఆర్ఎంపీ డాక్టర్ల యూనియన్ భవనం, రూ.10 లక్షలతో వడ్డెర కమ్యూనిటీ హాల్, అక్కెనపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, శాపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ భవనం నిర్మాణానికి శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి కోటి రూపాయల పైచిలుకు ఖర్చు పెట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కుల సంఘాల సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం ప్రతి కుల సంఘానికి సొంత భవనం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు కర్నాటి ఉపేందర్, మాదాసు చంద్రశేఖర్, ఎంపీటీసీలు కానుగు అంజయ్య, చిరబోయిన సావిత్రి, పుల్లంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, చిరుమర్తి యాదయ్య, యానాల అశోక్‌రెడ్డి, ఉప సర్పంచ్ సిరివంగి స్వామి, భాస్కర్‌రావు, యాదిరెడ్డి, జి. వెంకటేశ్వర్లు, మారయ్య, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎన్జీ కళాశాల సిబ్బంది

రామగిరి(నల్లగొండ) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎన్జీ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్ విష్ణుమూర్తి కుటుంబానికి ఎన్జీ కళాశాల సిబ్బంది రూ.7.57 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం కళాశాలలో విష్ణుమూర్తి సంస్మరణ సభ ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మునీర్, శ్రీనివాసులు, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, చంద్రశేఖర్, ప్రసన్నకుమార్, నాగరాజు, మల్లేశం, వెంకటేశ్, సూదిని వెంకట్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి ఆర్థికసాయం

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని ముశంపల్లి గ్రామానికి చెందిన దారమల్ల కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన సతీమణి పారిజాతకు శనివారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ.50 వేల ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అదేవిధంగా కోలాట బృందానికి చీరల కోసం రూ 25 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ బీరం స్వాతి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి : మండలంలోని చల్లవానికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కృష్ణయ్య తల్లిదండ్రులు వరికుప్పల నర్సింహ–ఇద్దమ్మ ఇటీవల మృతి చెందారు. శనివారం కృష్ణయ్యను రైతుబంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపోతు దేవేంద్రసత్యనారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సపావత్ సర్దార్, రాపోతు ముత్యాలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..

మునుగోడు : తమతోపాటు విద్యనభ్యసించి అకాల మరణం చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు పులిపలుపుల గ్రామానికి చెందిన యువకులు. పులిపలుపుల గ్రామానికి చెందిన పోషబోయిన వెంకన్న అనారోగ్యంతో మరణించాడు. వెంకన్న భార్య, కుమార్తె, కుమారులను ఆదుకునేందుకు అతడితోపాటు పదో తరగతి చదివిన స్నేహితులు చందాలు వేసుకుని శనివారం రూ.15వేలతోపాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి

కనగల్ : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని జి యడవల్లి ఉప సర్పంచ్ పర్సనబోయిన రామకృష్ణ, మత్స్యశాఖ డైరెక్టర్ కాడింగు దేవేందర్, కాడింగు వెంకటేశంతోపాటు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలువబోతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ స్కీంలను అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తపాలా శాఖ ఆధ్వర్యంలో మేరీ మాటీ-మేరా దేశ్


చిట్యాల : పేరేపల్లిలో మట్టిని సేకరిస్తున్న తపాలా శాఖ ఉద్యోగులు

చిట్యాల : మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి, పేరేపల్లి, ఏపూరు గ్రామాల్లో శనివారం జిల్లా తపాలా శాఖ ఆధ్వర్యంలో మేరీ మాటీ–మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలోని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సందర్శించి వారు నివసించిన ప్రాంతాల్లోని మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తపాలా శాఖ సూపరింటెండెంట్ రఘునాథస్వామి పాల్గొని మాట్లాడుతూ సేకరించిన మట్టిని ఢిల్లీలో నిర్మించబోయే అమృత వాటికకు తరలించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు రత్నం పుష్ప నర్సింహ, మాధవి మల్లేష్‌గౌడ్, ఎంపీటీసీ దుబ్బ పద్మకుమార్, తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ రవి, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు హరీశ్ కుమార్, రవీందర్, చందన, వాణి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


నల్లగొండ టౌన్ : సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్ల గొండ జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని శనివారం వారు కౌన్సిలర్లతో కలిసి సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జూకూరి రమేష్, కౌన్సిలర్లు జూలకంటి ధనలక్ష్మిశ్రీనివాస్, గోగుల రాములమ్మ, హిమబిందు, శ్రీనివాస్, చిన్నాల అలివేలు జానయ్య, అమీన సమద్, ఆయేషా పరేహన్, ఖలీల్, కేసాని వేణుగోపాల్‌రెడ్డి, ఏర్పుల తర్శన రవి, గాలి నాగరాజు, కార్తీక్, దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ, కె.విజయలక్ష్మి, సీహెచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : అంగన్‌వాడీ సిబ్బంది మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె శనివారం 20వ రోజు కొనసాగింది. సమ్మెకు ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు చాపల శ్రీను, వివిధ పార్టీల నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నెల్లికంటి అన్నపూర్ణ, లక్ష్మి, పద్మ, ధనమ్మ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి


నాంపల్లి : మానవహారం నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

కట్టంగూర్ : ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 6వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం రూ.18వేలతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు తవిటి వెంకటమ్మ, చెవుగోని ధనలక్ష్మి, రేణుక, భారతి, సుజాత, సంధ్య, పార్వతమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మండల కేంద్రంలోని ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఆశా కార్యకర్తలు కవిత, ఎదుళ్ల సునిత, లలిత, మమత, అరుణ, సునీత, శోభ, అనిత, జ్యోతి, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

వినాయకుడి నిమజ్జన వేడుకలు


నల్లగొండ : ఆర్జాలబావిలో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న వినాయకనగర్ కాలనీ వాసులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డూ వేలం పాట నిర్వహించారు. మిర్యాలగూడెంకు చెందిన ముస్లిం యువకుడు మహమ్మద్ సమీర్‌పాష లడ్డూను రూ.40,116 లకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గణేశ్ విగ్రహాన్ని స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భాషబోయిన శివప్రసాద్, అనిల్, వంగూరి మణికంఠ, గుండు సాయి తేజ, మహేష్, ఆంజనేయులు, శ్రావణ్‌కుమార్, రాజు, రవిందర్, మణికంఠ, శేఖర్ ఉన్నారు.

రూ.50116 పలికిన లడ్డూ

చిట్యాల : మండలంలోని పేరేపల్లి గ్రామంలో స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద శనివారం నిర్వహించిన వేలంలో లడ్డూను రూ.50,116లకు ఆ గ్రామానికి చెందిన రూపని యమున–రాము దక్కించుకున్నారు. యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని రైజింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద లడ్డూ వేలం నిర్వహించారు. పట్టణానికి చెందిన రావిరాల అశోక్ రూ. 70,011 లకు లడ్డూను దక్కించుకున్నాడు.

నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలి

నాంపల్లి : పాత తాలుకా కేంద్రమైన నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష నేతలు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చేస్తున్న రిలే దీక్షలు శనివారం కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుషిపాక నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెపాక వేలాద్రి, తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, పులకరం వెంకటయ్య, డోల్ దెబ్బ మండల అధ్యక్షుడు పన్నాల మల్లయ్య, హమాలీ సంఘం మండల అధ్యక్షుడు పెరమాళ్ల రాజు పాల్గొన్నారు.

గాదరి గెలుపునకు పాటుపడాలి

శాలిగౌరారం : తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆలయంలో చోరీ

కట్టంగూర్ : కట్టంగూర్ గ్రామ శివారు ఎస్ఎల్‌బీసీ కెనాల్ వద్ద హైవే పక్కన ఉన్న శ్రీ శివాంజనేయ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయ పూజారి నర్సింగోజు భిక్షమాచారి తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం తలుపుల తాళం ధ్వంసం చేసి అందులో ఉన్న శఠగోపం, హారతి ప్లేట్లు, గంటలు, రాగి చెంబు వంటి వస్తువులను అపహరించుకుపోయారు. వీటి విలువ సుమారు రూ.5వేలు ఉంటుందని పూజారి తెలిపారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ పూజారి తెలిపారు.

డాక్టర్ శంకర్‌కు సన్మానం

నల్లగొండ : నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) న్యూఢిల్లీ సభ్యుడు ప్రొఫెసర్ శంకర్‌ను శనివారం హైదరాబాద్‌లో నల్లగొండ డీవీఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ దొడ్డ శాంతికుమార్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆయన వెంట డీవీఎం విద్యాశిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గంగాధర్‌రావు ఉన్నారు.

భూ తగాదాలతో పత్తిచేనుకు గడ్డిమందు పిచికారీ

శాలిగౌరారం : భూ తగాదాల కారణంగా పత్తిచేనుకు గడ్డిమందు పిచికారీ చేయడంతో పంట పూర్తిగా ధ్వంసమైన సంఘటన మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో శనివారం జరిగింది. బాధిత రైతుతోపాటూ స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాధారంకలాన్ గ్రామానికి చెందిన మాచర్ల కృష్ణయ్య, మాచర్ల తిరుపతయ్య కుటుంబాల మధ్య కొంతకాలంగా భూ వివాదాలు జరుగుతున్నాయి. పలుమార్లు గ్రామ పెద్దమనుషుల సమక్షంలో భూమి పంచాయతీ విషయాన్ని మాట్లాడారు. కానీ సమస్య పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో మాచర్ల కృష్ణయ్యకు సంబంధించిన మూడెకరాల పత్తి చేలో మాచర్ల తిరుపతయ్య గడ్డి మందును పిచికారీ చేశాడు. దీంతో కృష్ణయ్యకు చెందిన మూడెకరాల భూమిలో 10 గుంటల విస్తీర్ణంలో పత్తిచేను దెబ్బతిన్నది. సుమారు రూ.50 వేలకు పైగా నష్టం జరిగినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

సమాజ సేవలో లయన్స్ క్లబ్ ముందంజ

నకిరేకల్ : సమాజ సేవలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని క్లబ్ జోన్ చైర్మన్ రావిరాల అశోక్ అన్నారు. నకిరేకల్ శివారులోని లయన్స్ వృద్ధాశ్రమంలో శనివారం జరిగిన లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ల అడ్వైజర్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్లబ్‌ల ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక లయన్స్, సెంటినియల్ క్లబ్‌ల అధ్యక్షులు ఉప్పల వెంకటరమణ, వంటిపాక సోమేష్, నవ్య క్లబ్ అధ్యక్షురాలు కందాల శోభారెడ్డి, ప్రతినిధులు వరకాంతం నారాయణరెడ్డి, కందాల ప్రేమ్‌నాథ్ రెడ్డి, రాంమోహన్‌రావు, బచ్చు ఆంజనేయులు, బొల్లం శోభా తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ టికెట్ ఇవ్వాలని వినతి

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే టికెట్ తనకు వచ్చేలా సహకరించాలని కోరుతూ బీజేపీ దళితమోర్చా జిల్లా కన్వీనర్ గోలి ప్రభాకర్ శనివారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లుకు తన బయోడేటా అందజేశారు. ఆయన వెంట చేపూరి రాజు, ఆదిమల్ల దేవేందర్, జానయ్య తదితరులు ఉన్నారు.